అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయాల్లో తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శోభాయాత్రలు, కోలాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల రామలక్ష్మణుల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. గజ్వేల్ రామాలయంతో పాటు క్యాసారం ఆలయంలో మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి పాల్గొన్నారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. -సిద్దిపేట నెట్‌వర్క్, జనవరి 22

గజ్వేల్‌అర్బన్: పూజల్లో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,ర్యాలీగా వెళ్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

ఊరూరా రామనామం

హుస్నాబాద్: ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న భక్తులు

నంగునూరు: అక్కెనపల్లిలో

గజ్వేల్: 50కోట్ల రామనామాలతో అభిషేకం చేస్తున్న రామరాజు

రాయపోల్: భక్తులకు అన్నదానం


మిరుదొడ్డి: సీతారాముల కల్యాణం

వర్గల్: శోభాయాత్రలో భక్తులు

గజ్వేల్: కొల్గూర్‌లో బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్, ఎంపీటీసీ జ్యోతిస్వామి

కొమురవెల్లి: గురువన్నపేటలో..

హుస్నాబాద్‌టౌన్: గోదాంగడ్డలో హోమం

మర్కూక్: పల్లకీసేవ

కొండపాక: మర్పడగలో..

హుస్నాబాద్: దేవతా వేషధారణలో..

దుబ్బాక: లచ్చపేటలో రామ సంకీర్తనలో బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక: దుబ్బాకలో శ్రీరామ నామస్మరణతో విద్యార్థుల నృత్యం

సిద్దిపేట టౌన్: ప్రత్యేక వేషధారణలో చిన్నారులు

సిద్దిపేటరూరల్: చిన్నగుండవెల్లిలో సాగుతున్న శోభాయాత్ర

మద్దూరు(ధూళిమిట్ట): గాగిళ్లాపూర్‌లో రామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

బెజ్జంకి: శోభాయాత్రలో పాల్గొన్న సింగిల్‌విండో చైర్మన్ శరత్‌రావు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

చేర్యాల, జనవరి 22 : ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఒక హెచ్ఎంతో పాటు స్కావెంజర్‌ను నియమించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఎం.అయిలయ్య, ఆర్.కిష్టయ్య, బి.శ్రీనివాస్, మండలాధ్యక్షుడు అంబాల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, నాయకులు ఉప్పల ప్రేమ్ కుమార్, తుకారాం, సత్యనారాయణ, ఏ.సిద్ధయ్య, బి. రామలింగం,ఎం. అయోధ్య, జి.బుచ్చయ్య, టి.యాదయ్య పాల్గొన్నారు.

లాండ్రీషాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

సిద్దిపేట కమాన్, జనవరి 22: సిద్దిపేట పట్టణ రజక లాండ్రీ షాప్, డ్రై క్లీనింగ్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాయణరావుపేట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చెవిటి నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా చెవిటి కిరణ్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బోనగిరి కనకయ్య, భూంపల్లి సంతోశ్, భూంపల్లి శ్రీనివాస్, భూంపల్లి కనకరాజు, చిట్టపురం అనిల్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండోసారి లాండ్రీ షాప్, డ్రై క్లీనింగ్ షాప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

ముస్త్యాల పంచాయతీ భవనం ప్రారంభం

ముస్త్యాల పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఎల్లారెడ్డి

చేర్యాల, జనవరి 22 : మండలంలోని ముస్త్యాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంపీటీసీ ఖమర్‌సుల్తానా, ఉపసర్పంచ్ మీస రవితేజ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు సన్మానం

ములుగు, జనవరి 22 : కరాటే పోటీల్లో గెలుపొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములుగుకు చెందిన ముగ్గురు విద్యార్థులను సోమవారం ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి అభినందించారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో నిర్వహించిన జడ్పీహెచ్ఎస్ ములుగుకు చెందిన రేణుశ్రీ, కీర్తన, భవాని పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఉపాధ్యాయులు అభినందించారు.

24న మున్సిపల్ సాధారణ సమావేశం

హుస్నాబాద్‌టౌన్, జనవరి 22 : ఈనెల 24న బుధవారం మున్సిపల్ సాధారణ సమావేశం జరుగనున్నదని కమిషనర్ ఎంఆర్. రాజశేఖర్ తెలిపారు. మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజావాణిలో సర్పంచ్‌పై ఫిర్యాదు

కుకునూర్‌పల్లి, జనవరి 22: మండల పరిధిలోని మంగోల్ సర్పంచ్ కిరణ్‌పై అదే గ్రామానికి చెందిన సుదర్శనాచారి సోమవారం అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్‌కు నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను తన సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నాడని, అదే విధంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను సొంత పనులను వాడుకుంటున్నడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండడంతో నీటి పైప్‌లైన్ పగిలిపోతుందనే దానిపై కాంక్రీట్ వేసి చదును చేశామని, అది నా సొంత స్థలం కాదన్నారు. ట్రాక్టర్‌ను కంకర తీసుకొచ్చేందుకు మాత్రమే వినియోగించా .., తప్ప ఎలాంటి పనులు వాడుకోలేదన్నారు. తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నరని వెల్లడించారు.

పెద్దపట్నం వద్ద అపశృతి

భక్తులను నిలువరించకలేక పోవడంతో కిందపడ్డ పోలీసులు, భక్తులు

గాయపడిన మంజుల

చేర్యాల, జనవరి 22 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన పట్నం వారం అగ్నిగుండం, పెద్దపట్నం వద్ద అపశృతి దొర్లింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అర్చకులు పోలీసుల పహారాలో అగ్నిగుండం, పెద్దపట్నం వద్దకు తీసుకువస్తున్న క్రమంలో భక్తులను పోలీసులు నిలువరించకపోవడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో పలువురు భక్తులు, పోలీసులు కిందపడిపోగా, హైదరాబాద్‌కు చెందిన మంజుల తలకు గాయమైంది. రంగారెడ్డి, హైదరాబాద్‌లకు చెందిన లక్ష్మి, మాధవి, మంజుల తోపులాటలో స్పృహ కోల్పోయారు. ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన కనకరాజు అనే భక్తుడికి కాలువిరిగింది. గాయాలపాలైన భక్తులతో పాటు కాలువిరిగిన, స్పృహకోల్పోయిన భక్తులను కొమురవెల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య సేవలు అవసరం ఉన్న వారిని ఇతర దవాఖానలకు తరలించారు.

విఫలమైన పోలీసుల వ్యూహం

అగ్నిగుండం, పెద్దపట్నం వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు రచించిన వ్యూహం విఫలమైంది. పెద్దపట్నం, అగ్నిగుండాలు వేసే ప్రదేశానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులను పోలీసులు ఎక్కువ సంఖ్యలో పంపించడంతో రద్దీ పెరిగింది. భక్తులను నిలువరించాల్సింది పోయి పోలీసులు విలేకరులపై ఆంక్షలు విధించడంతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడ్డారు.

దేవులపల్లి రమేశ్‌కు జాతీయ పురస్కారం

నంగునూరు, జనవరి 22 : మండల కేంద్రమైన నంగునూరుకు చెందిన దేవులపల్లి రమేశ్‌కు జాతీయ సాహిత్య పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో శ్రీశ్రీ కళావేదిక, అంతర్జాతీయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రమేశ్‌కు ఈ అవార్డును ప్రదానం చేసి సన్మానించారు. సాహిత్య సేవను గుర్తించి సాహిత్య పురస్కారం ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

'తపాస్‌పల్లి'కి నీటిని విడుదల చేయాలి

చేర్యాల, జనవరి 22 : కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు విడుదల చేసి అక్కడ నుంచి చేర్యాల ప్రాంతంలోని చెరువులను నింపాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్ కోరారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల ప్రాంతం మెట్ట ప్రాంతం కావడంతో చెరువుల్లో నీరు లేక భూగర్భజలాలు అడుగంటిపోయాయని, పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. పంటలు ఎండకముందే జలాలు విడుదల చేసి పంటలను సంరక్షించాలన్నారు. సమావేశంలో నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, తిగుళ్ల కనకయ్య, బాలరాజు పాల్గొన్నారు.

చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

గజ్వేల్, జనవరి 22 : క్షణికావేశంతో చెరువులో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గజ్వేల్ పట్టణంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై పండరి తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ పట్టణంలోని పాతబస్తీకి చెందిన షేక్ షోయల్ (23)వృత్తి రీత్యా ప్లంబర్. ఆదివారం రాత్రి మద్యం తాగి ఇంటికి రావడంతో తల్లిదండ్రులు ఇంట్లో ఫంక్షన్ ఉండ గా ఎందుకు తాగొచ్చావని అడగడంతో క్షణికావేశంతో ఇంటి నుంచి పక్కనే ఉన్న పాండవుల చెరువు వద్దకు వెళ్లి దూకాడు. కొడుకు వెనకాలే వెళ్లిన తండ్రి చెరువు సమీపంలో ఉన్న యువకులను అడగ్గా, చెరువులో పెద్ద శబ్దం వచ్చిందని చెప్పారు. అందరూ వెళ్లి చెరువులో చూడగా నీటి అలలు కనిపించడంతో వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం ఫైర్ సిబ్బంది సాయంతో వెతుకగా మృతదేహం లభించింది. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పండరి తెలిపారు.

కమనీయం.. తెలుగు రామాయణం

తెలుగు రామాయణ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, జనవరి 22: కమనీయం తెలుగు రామాయణం అని విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ హరినాథ శర్మ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కేవీ. రాఘవాచార్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రామాయణ సంపుటీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హరినాథ శర్మ మాట్లాడుతూ శ్రీరామ ప్రాణప్రతిష్ఠ విశ్వవ్యాప్తంతో ఇక రామాయణం నిత్య నవీనమన్నారు. రామాయణం లాంటి ఇతిహాసాలను చదవడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడిన వారవుతారని ప్రిన్సిపాల్ ప్రసాద్ అన్నారు. శ్రీరామ చంద్ర మూర్తి ప్రాణ ప్రతిష్ఠ రోజున రాఘవాచారి జయంతి, తెలుగు రామాయణం పుస్తకావిష్కరణ జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలుగు విభాగాధిపతి మహేందర్ అన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

రోడ్డు భద్రత వారోత్సవాల్లో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట టౌన్, జనవరి 22 : రోడ్డు భద్రత నిత్య జీవితంలో భాగం కావాలని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. రవాణాశాఖ కార్యాలయంలో జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనానదారులకు ట్రాఫిక్ నియమాలను వివరించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక కృషితో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించారన్నారు. అంతకుముందు మరో 150 మంది యువత టెస్ట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

హుస్నాబాద్, జనవరి 22 : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని హుస్నాబాద్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రెడ్డి, టీఎస్ఈ చేతన్ కుమార్, ఆర్‌టీఏ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామ మందిర నిర్మాణానికి భూమి పూజ

చేర్యాల, జనవరి 22 : ఆయోధ్యలో శ్రీరాముడి విగ్రహప్రాణప్రతిష్ఠ సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని వీరన్నపేట గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి వారి ఆలయంలో సీతారామాంజనేయ స్వామి మందిర నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండపాక భిక్షపతి, ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్, ఇస్కాన్ టెంపుల్ ఇన్‌చార్జీ అరిగే శ్రీనివాస్, వివిధ కులాల నాయకులు పాల్గొన్నారు.

రేబర్తి రామాలయానికి మైక్‌సెట్ అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 22 : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలోని రామాలయానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి రూ.32 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను అందజేశారు. అదేవిధంగా మద్దూరు గ్రామంలో బాలరాముడి ప్రతిష్ఠాపన ఉత్సవంలో భాగంగా నిర్వహించిన అన్నదానానికి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కాగా రేబర్తిలో భాస్కర్‌రెడ్డి దంపతులను ఆలయక కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

సిద్దిపేట అర్బన్, జనవరి 22 : జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు నేరుగా ప్రజల సమస్యలను విని పరిష్కరించడానికి మొదలు పెట్టిన గొప్ప కార్యక్రమం ప్రజావాణి అని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం అర్జీదారుల నుంచి ఆమె ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఎంతో ఆశతో కార్యాలయానికి వస్తారని.. వారందరికీ న్యాయం చేయడం మన కర్తవ్యమని అధికారులకు సూచించారు. అర్జీదారుల నుంచి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలన్నారు. వివిధ సమస్యలపై మొత్తం 16 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. డీఆర్‌వో నాగరాజమ్మ, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముట్రాజ్‌పల్లి ఆర్ అండ్‌ఆర్ కాలనీలోని సింగారం గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

వ్యర్థాల సేకరణ వస్తువుల పంపిణీ

సిద్దిపేట అర్బన్, జనవరి 22 : సిద్దిపేట రూరల్ మండలానికి చెందిన 14 గ్రామపంచాయతీలకు సాహస్ ఎన్‌జీవో వారి సహకారంతో వ్యర్థాల సేకరణ వస్తువులను అదనపు కలెక్టర్ గరిమా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో దేవకీదేవి పాల్గొన్నారు.

చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్

గజ్వేల్, జనవరి 22 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ సహకారంతో చెకుముఖి సైన్స్ సంబురాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ఇందులో పాఠశాలలో తరగతికి ఒకరు చొప్పున మండల స్థాయి టెస్ట్‌కు హాజరుకావాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నర్సింహులు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

కుకునూర్‌పల్లి, జనవరి 22: ప్రభుత్వం వెంటనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. అంతకుముందు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వెంకట్‌కిరణ్, మండలాధ్యక్షుడు శివుడు, రాజనర్సింహులు, బైండ్ల సత్యం, రామచంద్రం, ప్రవీణ్, రామచంద్రం ఉన్నారు.

తంజీమ్ నూతన కార్యవర్గం

సిద్దిపేట టౌన్, జనవరి 22 : తంజీముల్ మసాజిత్ నూతన కార్యవర్గాన్ని సుప్రీం బాడీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జియాఉద్దీన్ ఆసీఫ్, ఉపాధ్యక్షుడిగా ఉబేద్ హుస్సేన్, గౌరవ అధ్యక్షుడిగా సలీమ్ సర్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు జియాఉద్దీన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేటలో అతి పురాతనమైన తంజీమ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సుప్రీం బాడీ అధ్యక్షుడు జుబేర్ హుస్సేన్, కౌన్సిలర్లు వజీర్, మోహిజ్, రియాజ్, హర్షద్, మాజీ కౌన్సిలర్ జావెద్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.